GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 6 | సంచిక : 214 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : మార్చి 19-2024 | పేజీలు : 3

ఆరు రాష్ట్రాల ఉన్నతాధికారులను తొలగించిన ఇసి

టీ మీడియా, మార్చి 18,కోల్‌కతా :

పశ్చిమబెంగాల్ డిజిపి సహా ఆరు రాష్ట్రాల ఉన్నతాధికారులను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) సోమవారం తొలగించింది. పశ్చిమ బెంగాల్ డిజిపిని ఎన్నికల సంబంధిత విధులకు బదిలీ చేయాల్సిందిగా ఇసిఐ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఉత్తర్వులు పంపింది. ఆ పదవిని భర్తీ చేసే వరకు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని సీనియర్ అధికారికి ఆ విధులను అప్పగించాలని ఆదేశించింది. సోమవారం సాయంత్రం 5.00 గంటల లోపు డిజిపి పదవికి అర్హులైన అధికారుల జాబితాను పంపాలని ఆదేశించింది.

ఆరు రాష్ట్రాల హెూంశాఖ కార్యదర్శుల తొలగింపు

అలాగే గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ల హెూంశాఖ కార్యదర్శులను కూడా తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బృహన్ ముంబయి మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్‌తోపాటు అదనపు కమిషనర్లు, ఉప కమిషనర్లను తొలగించింది. మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌ల సాధారణ పరిపాలనా విభాగాల కార్యదర్శులను కూడా తొలగించినట్లు ఆ వర్గాలు తెలిపాయి.ఎలక్షన్ కమిషన్ చీఫ్ రాజీవ్ కుమార్ ఇతర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధులతో కూడిన కమిషన్ సోమవారం భేటీ అయిన అనంతరం ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎలక్షన్ కమిషన్ ఈవిధమైన చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

తెలంగాణ డబ్బు ఢిల్లీ పెద్దలకు చేరుతోంది

- ప్రధాని మోడి

టీ మీడియా, మార్చి 18, జగిత్యాల :

తెలంగాణ డబ్బు ఢిల్లీ పెద్దలకు చేరుతోందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. సోమవారం ఉదయం జగిత్యాలలో నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప సభలో మోడి ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ లపై విమర్శలు సంధించారు. దేశంలో జరిగిన స్కామ్‌లన్నింటికి కుటుంబ పార్టీలే కారణమన్నారు. వికసిత్ భారత్ కోసం తెలంగాణ ప్రజలు ఓటు వేయబోతున్నారని చెప్పారు. తెలంగాణలో బిజెపి క్రమంగా బలపడుతోందన్నారు. తెలంగాణ ప్రజలు అబ్ కీ బార్ .. 400 పార్ అంటున్నారని ప్రధాని అన్నారు. " నాకు ప్రతి మహిళా ఓ శక్తి స్వరూపం " లా కనిపిస్తుందని, శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా ? శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో.. జూన్ 4 న తెలుస్తుందన్నారు. తెలంగాణ నుండి డబ్బులు ఢిల్లీలో కుటుంబ పార్టీ పెద్దలకు వెళతాయన్నారు. తెలంగాణలో బిజెపికి ఎన్ని సీట్లు ఎక్కువ వస్తే .. తనకు అంత శక్తి వస్తుందని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రైతుల ఆదాయం పెంచడం కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోడి విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. " నేను భారతమాత పూజారిని " అన్నారు. తెలంగాణ.. ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల అని కొనియాడారు. బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుందని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని తన ఏటీఎంగా మార్చుకుందని ఎద్దేవా చేశారు. ఒక దోపిడీదారు.. మరో దోపిడీదారుపై పోరాడలేరని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందన్నారు. తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని నరేంద్ర మోడి చెప్పారు.

ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నా

- తమిళిసై సౌందర్ రాజన్

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :

తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనామాపై తమిళిసై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిపై పేర్కొన్నారు.తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

రమేష్ ఎన్నికల బాండ్ల మాయ

- హిమాచల్‌లో 'రుత్విక్'కు డ్యామ్ కాంట్రాక్టు
- ఆ వెంటనే రూ.45 కోట్ల బాండ్లు కొనుగోలు

టీ మీడియా, మార్చి 18,న్యూఢిల్లీ బ్యూరో :

బిజెపి రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ భారీ మొత్తంలో ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయడం, ఆయన సదరు బాండ్లను కొనుగోలు చేసిన సమయం అనేక అనుమానాలకు తావిస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక కీలకమైన జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణపనులను ఆయన తనయుడు సిఎం రిత్విక్ రమేష్ కీలక పాత్రదారిగా ఉన్న రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ (ఆర్‌పిపిఎల్) కైవసం చేసుకోవడం, ఆ తర్వాత ఆదాయపన్ను శాఖ అధికారులు ఆయన సంస్థలకు చెందిన కార్యాలయాల్లో సోదాలు జరపడం తదితర పరిణామాల నేపథ్యంలో సిఎం రమేష్‌కు చెందిన సంస్థలు భారీ మొత్తంలో ఎన్నికల బాండ్లు కొన్నారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందే వాటిని కొనుగోలు చేయడం విశేషం. హిమాచల్ ప్రదేశ్‌లో సున్నీ జలవిద్యుత్ ప్రాజెక్టు కోసం రూ.1,098 కోట్ల విలువైన నిర్మాణ పనుల కాంట్రాక్టును పొందిన కొద్ది రోజులకే రిత్విక్ సంస్థ రూ.5 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేశారు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయగా..ఆ తర్వాత మళ్లీ రూ.40 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌పిపిఎల్)లో రిత్విక్ రమేష్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా కీలకమైన బాధ్యతల్లో ఉన్నారు. రిత్విక్ అనేది 1999 మార్చి 31న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్, అన్‌లిస్టెడ్ కంపెనీ. ఈ సంస్థకు 2023 జనవరి 14న సున్నీ డ్యామ్ నిర్మాణ పనుల కాంట్రాక్టు లభించింది.

రెండు విడతల్లో కొనుగోళ్లు

సున్నీ డ్యామ్ కాంట్రాక్టును పొందిన రెండు వారాల తరువాత, ఆర్‌పిపిఎల్ 2023 జనవరి 27న ఒక్కొక్కటి రూ.కోటి చొప్పున ఐదు బాండ్‌లను కొనుగోలు చేసింది. రిత్విక్ ప్రాజెక్ట్స్ 2023 ఏప్రిల్ 11న మరో విడత రూ.40 కోట్లు విలువ చేసే 40 బాండ్‌లను కొనుగోలు చేసింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇది జరిగింది.

ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) 2023 జనవరి 4 రూ.2,614 కోట్ల సున్నీ డ్యామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను ఆమోదించింది. పది రోజుల తరువాత రిత్విక్ ప్రాజెక్టులకు నిర్మాణ కాంట్రాక్టు లభించింది. ఆర్‌పిపిఎల్ తనను తాను 'ప్రముఖ నిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థగా పేర్కొంది. కంపెనీ దేశవ్యాప్తంగా జల విద్యుత్ ప్రాజెక్టులు, కాంక్రీట్ డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్ ప్రాజెక్టులు, సొరంగాలు, నీటిపారుదల కాలువలు, వంతెనలు, హైవేలు, హౌసింగ్ కాలనీల నిర్మాణంలో గణనీయమైన పురోగతిని సాధించింది' అని పేర్కొంది.

సున్నీ డ్యామ్‌కు వ్యతిరేకంగా నిరసనలు

సున్నీ డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా, మండి జిల్లాల్లో విస్తరించి ఉన్న సట్లెజ్ నదిపై నిర్మిస్తున్న రన్-ఆఫ్-ది-రివర్. తక్కువ పరిహారం, 2013 భూసేకరణ, పునరావాసం, పునరావాస చట్టం అమలు చేయకపోవడం, ప్రాజెక్టు స్థలంలో చెత్తాచెదారం 900 మీటర్ల పరిధికి మించి పడిపోవడం, పంట నష్ట పరిహారం చెల్లించడం, స్థానికులకు సైట్‌లో ఉద్యోగాలు తగినంతగా అందించకపోవడం వంటి వాటిని నిరసిస్తూ బాధిత గ్రామాల స్థానికులు ఆందోళనలు చేస్తున్నారు. 2023 డిసెంబరులో ప్రారంభమైన నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. తమ భూములను పాక్షికంగా లేదా పూర్తిగా కోల్పోయిన 1,000 మందికి పైగా భూ యజమానులు తమ డిమాండ్‌లను నెరవేర్చకపోతే దేశవ్యాప్త రైతుల నిరసనలకు పిలుపునిచ్చేందుకు నిర్ణయించుకున్నారు.

చంద్రబాబుకు ఎంపి సిఎం రమేష్ సన్నిహితుడు. 2019 వరకు టిడిపిలో ఉన్నారు. 2014- 2018 మధ్య తెలంగాణ నుంచి పార్టీ రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఆయన కంపెనీ అనేక ప్రధాన నీటిపారుదల, నిర్మాణ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి పొందింది. ఆయన కుమారుడు రిత్విక్ రమేష్ కంపెనీ బోర్డులో 'ప్రెసిడెంట్ ఆపరేషన్స్' హెూదాలో ఉన్నారు.

2003లో కంపెనీ ఆదాయం రూ.61 కోట్లు ఉన్న ప్రభుత్వ సబ్-కాంట్రాక్టర్ 2009లో రూ.488 కోట్లకు ఎలా పెరిగిందనే దానిపై సిబిఐ విచారణ కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును 2009లో వైఎస్ విజయలక్ష్మి ఆశ్రయించారు. రాజకీయ ప్రేరేపితమని కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

2018 అక్టోబరులో సిఎం రమేష్‌కు చెందిన రూ.100 కోట్ల విలువైన లావాదేవీలపై ఆదాయపు పన్నుశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కడపలోని ఆయన ఇంటిపై, హైదరాబాద్‌లోని ఆర్‌పిపిఎల్ కార్యాలయ ఆవరణలపై దాడులు నిర్వహించింది. ఆర్‌పిపిఎల్ 'కనిపెట్టలేని లావాదేవీల'తో రూ.74 కోట్లను స్వాధీనం చేసుకుంది. మరో రూ.24 కోట్లు 'అవాస్తవమైనవి' అని పేర్కొన్నారు. అనంతరం కొన్ని నెలల తరువాత 2019 జూన్‌లో రమేష్ బిజెపిలో చేరారు.

హస్తినలో రేవంత్.. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

టీ మీడియా, మార్చి 18,ఢిల్లీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యారు. 100 రోజుల పాలన, హామీల అమలుపై హైకమాండ్‌కు రేవంత్ వివరణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ బలోపేతం, నేతల చేరికలపై సోనియా గాంధీతో రేవంత్ రెడ్డి చర్చిస్తున్నట్లు సమాచారం.

అభ్యర్థుల ఎంపికపై చర్చలు..

అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారంపై అధిష్ఠానంతో రేవంత్ చర్చలు జరుపుతున్నారు. కాగా, రేపు లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో.. రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. అలాగే మేనిఫెస్టో ముసాయిదా ఖరారుపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లో రేవంత్ రెడ్డి పాల్గొనబోతున్నారు.ఈ సమావేశంలో తెలంగాణలోని 13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేయనుంది. కాంగ్రెస్ తొలి జాబితాలో ఇప్పటి వరకు 4 లోక్‌సభ స్థానాలకు (మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జహీరాబాద్, నల్గొండ) అభ్యర్థులను ప్రకటించింది. ఇక వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, పెద్దపల్లి, భువనగిరి, చేవెళ్ల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, మెదక్, నిజామాబాద్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితా పెండింగ్‌లో ఉంది.ఈ స్థానాలకు సంబంధించి ఆశావహులు ఎవరు? అక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది? వంటి అంశాలన్నింటిపై సోనియా, రాహుల్ గాంధీలతో రేవంత్ చర్చిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు ఎన్నికల ప్రచార అంశంపై కూడా చర్చించనున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సోనియా, రాహుల్ గాంధీలను సీఎం రేవంత్ ఆహ్వానించనున్నారు.

షిఫా ఆస్పత్రిపై మరోసారి కాల్పులకు తెగబడిన ఇజ్రాయిల్

టీ మీడియా, మార్చి 18, గాజా :

గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున గాజాస్ట్రిప్‌లోని అతిపెద్ద ఆస్పత్రి షిఫాపై ఇజ్రాయిల్ దళాలు దాడికి దిగాయి. హమాస్ మిలిటెంట్లు అక్కడ ఉన్నారని, కాంపౌండ్ లోపల నుండి కాల్పులు చేపట్టారని ఆరోపించాయి. ఇవే ఆరోపణలతో గతేడాది నవంబర్‌లోనూ షిఫా ఆస్పత్రిపై ఇజ్రాయిల్ దళాలు దాడులు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఆస్పత్రిలో సుమారు పదివేల మంది ప్రజలు ఆశ్రయం పొందుతున్నారని పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఇజ్రాయిల్ దళాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, పౌరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ దళాలు ట్యాంకులు, ఫిరంగులతో మెడికల్ కాంప్లెక్స్‌ను చుట్టుముట్టాయని, లోపల ఉన్న వారిపై కాల్పులు జరిపినట్లు ఆస్పత్రిలో ఆశ్రయం పొందుతున్న వ్యక్తులు తెలిపారు. భవనాలపై దాడి చేయడంతో పాటు డజన్ల కొద్దీ పౌరులను అదుపులోకి తీసుకున్నాయని అన్నారు. తాము లోపల చిక్కుకుపోయామని మూడు నెలలుగా ఈ ఆస్పత్రిలో ఆశ్రయం పొందుతున్న అబ్దల్ హదీ సయ్యద్ అనే వ్యక్తి తెలిపారు. కదిలితే ఇజ్రాయిల్ దళాలు కాల్పులు జరుపుతున్నాయని, దీంతో వైద్యులు ఎక్కడికక్కడ నిలిచిపోయారని, అంబులెన్స్ సేవలు ఆగిపోయాయని అన్నారు. ఆస్పత్రిలోని కొన్ని భవనాలపై సైన్యం " నిర్దిష్టమైన ఆపరేషన్" ప్రారంభించిందని ఇజ్రాయిల్ చీఫ్ మిలటరీ ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ఆ ఆస్పత్రిలో హమాస్ మిలిటెంట్లు ఉన్నారని, దాడులకు యత్నిస్తున్నారని అన్నారు. దాడిలో భాగంగా తమ బలగాలు సుమారు 80 మందిని అదుపులోకి తీసుకున్నాయని అన్నారు. ఆస్పత్రి లోపల నుండి తమ బలగాలపై కాల్పులు జరుపుతున్నారంటూ కొన్ని వీడియోలను సైన్యం విడుదల చేసింది. రోగులు, వైద్య సిబ్బంది భవనంలోనే ఉండవచ్చని, అక్కడి నుండి వెళ్లాలనుకునే సాధారణ పౌరులకు సురక్షితమైన మార్గం ఉందని హగారీ తెలిపారు.

ప్యాకేజీల కోసం కాదు.. ప్రజాసేవ కోసమే బీఆర్ఎస్‌లోకి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :

ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఇవాళ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్పీ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ భవన్‌కు సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకత్వానికి హృదయపూర్వక వందనాలు. నన్ను నమ్మి చివరి వరకు నాతో ప్రయాణం చేసేందుకు వచ్చిన ఆప్తులకు కూడా ధన్యవాదాలు. నన్ను అక్కున చేర్చుకుని ఇంత దూరం నడిపించిన తెలంగాణ ప్రజానీకానికి పాదాభివందనాలు తెలిపారు ఆర్ఎస్పీ.

27 నుంచి జగన్ బస్సు యాత్ర..

టీ మీడియా, మార్చి 18,అమరావతి :

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలకు నాలుగో దశలో మే 13న పోలింగ్ జరగనుంది.ఈ క్రమంలో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకు ఈ నెల 27 నుంచి దాదాపు 21 రోజుల పాటు 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర చేయనున్నారు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగుతుందని, 25 సభలు నిర్వహిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.ఏప్రిల్ రెండో వారంలో ఎన్నికల బహిరంగ సభల్లో సీఎం పాల్గొంటారని పేర్కొన్నారు.

రైతులకు వానగండం.. అకాల వర్షాలతో ఆగమాగం..

టీ మీడియా, మార్చి 18, వరంగల్ :

అన్నదాతలను ప్రకృతి పగబట్టింది. వాతావరణంలో ఏర్పడిన మార్పులు రైతులను కలవరపెడుతున్నాయి. చేతికందిన పంట వర్షార్పణం అయిపోతుండటంతో రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. మిర్చి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అసలే ఈ ఏడాది మిర్చికి సరైన ధర లేక తలలు పట్టుకుంటున్న రైతులకు ఇప్పుడు వాతావరణ ప్రతికూల పరిస్థితులు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. చేతికి అందిన వరి, మిర్చి పంటను కాపాడుకోవడం కోసం పడరానిపాట్లు పడుతున్నారు రైతన్నలు. కలాల్లో అరబోసిన మిర్చి పంటను పాలిథిన్ కవర్లతో కప్పి వర్షంలో తడవకుండా కాపాడుకుంటున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి వాతావరణంలో మార్పులు సంభవించాయి. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చేతికి అందిన పంట పూర్తిగా వర్షాలపాలైపోతుందని దిగులుతో తలలు పట్టుకుంటున్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా..

- రాత్రికి రాత్రే జేసీబి తో భూమిని చదును చేసిన వైనం
- పట్టనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

టీ మీడియా, మార్చి 18, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని 21వ వార్డు భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని సులబ్ కాంప్లెక్స్ పక్కన ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అధికార పార్టీ నాయకుడే తెర వెనకుండి తన తమ్ముడిని ముందు నిలిపి ఇదంతా నడిపిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకుడు ప్రభుత్వం మారగానే మళ్లీ పార్టీ మారి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. గతంలో కాలనీవాసులు ఆ స్థలంను చెత్త వేసేందుకు ఉపయోగించినట్లు అక్కడి ప్రజలు చెప్తున్నారు.కానీ ఆ స్థలం మాదే అంటూ ఒక పేపర్ సృష్టించి, రౌడీలను మోహరించి రాత్రికి రాత్రే భూమిని జేసీబి ని పెట్టి చదును చేసి సిమెంట్ పోల్స్, పెన్సింగ్ వేసి కబ్జా చేస్తున్నారని కాలనీ ప్రజలు అంటున్నారు.ఈ భూమి ప్రభుత్వ భూమి అని ప్రజలు వెళ్లి అడగగా రౌడీలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని కాలనీ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాతనపల్లి మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డుల్లో కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికార యంత్రాంగం సర్వశక్తులా ప్రయత్నించింది. ప్రస్తుత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా సరే సంబంధిత అధికారులు ఇటువైపు ఎందుకు రాలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు బ్రతుకుదెరువు కోసం ప్రభుత్వ భూమిలో చిన్న గుడిసె వేసుకుంటేనే తొలగించే అధికారులు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కబ్జాలు

చేసేందుకు విశ్వప్రయత్నం చేసి విఫలమైన కొంతమంది ఇప్పుడు తిరిగి ఆభూములను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వారి ప్రయత్నాలకు బడా నాయకులు సైతం ఆపన్న హస్తం అందిస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు.అందులో భాగంగానే భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని రెండు ఎకరాల భూమి కబ్జాకు గురవుతున్నట్లు ఆరోపించారు. 21 వవార్డులో కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, మిగతా వార్డుల్లో సైతం ప్రభుత్వ భూమిని రక్షించేందుకు ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వభూములు కబ్జాచేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ పార్టీ నాయకులైనా సరే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని స్థానిక చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని పుర ప్రజల కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి అయితే కాపాడుతాం : మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని 21 వ వార్డు భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా లోని సులబ్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయంపై మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్ ను టీ మీడియా వివరణ కోరగా.. అది ప్రభుత్వ భూమి అయితే ఖచ్చితంగా కాపాడి తీరుతామని, కబ్జాకు గురైన ఆ భూమి విచారణ లో ప్రభుత్వ భూమి అని తేలితే చుట్టూ పెన్సింగ్ వేస్తామని,సూచిక బోర్డును సైతం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అన్నారు.

స్థానిక కౌన్సిలర్ పార్వతి విజయ ను వివరణ కోరగా..

భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియా ప్రాంతంలోని సర్వే నెంబర్ 7 లో గల ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ ప్రజా ప్రతినిధి తమ్ముడు కబ్జా చేస్తున్నాడని తెలిసిందని అన్నారు. మందమర్రి ఎమ్మార్వో కు సైతం సమాచారం అందించామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే వివేక్ కు కూడా సమాచారం అందించామని అన్నారు.

బిజెపిలో చేరిన యువకులు

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో కాసిం నగర్ గ్రామ వార్డు మెంబర్ నాగరాజు, యువ నాయకుడు శివ ఆధ్వర్యంలో యువకులు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలో చేరడం జరుగుతుందని మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయం ఖాయమైందని, ఈ పర్యాయం 400 సీట్లు దాటడమే బిజెపి లక్ష్యమని జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాల్లో చారిత్రాత్మకంగా భారతీయ జనతా పార్టీకి 400 పైచిలుకు రావడం ఖాయమని మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గారు ప్రమాణ స్వీకారం చేయడం తత్యమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, హరికృష్ణ, వెంకటేష్, గుండెమోని శివ, సత్యం, ఎం వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భాశెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి%ఉ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీనివాసులు గౌడ్ మండల అధ్యక్షులు సంద వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బీచుపల్లి నాయుడు ఎద్దుల అశోక్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

టీ మీడియా, మార్చి 18, గోదావరిఖని:

రామగుండం కమిషనరేట్ పరిధి, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి అధ్యక్షతన సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు క్రెడిట్ కార్డ్స్, రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, లోన్ యాప్ ఓటిపి, ఓఎల్ఎక్స్ కాల్స్ గురించి www.cybercrime.gov.in సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని కోరారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https//cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్లకు సూచించారు.

పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును. పరీక్ష కేంద్రాల్లోని విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎంతమంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్ ఉమాదేవి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా బాలికల ఉన్నత

పాఠశాల పదో తరగతి ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్ ఉమాదేవి, వనపర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టెన్త్ విద్యార్థులు

టీ మీడియా, మార్చి 18,జోగులాంబ గద్వాల:

జిల్లాలో సోమవారం ఉదయం దారుణ ఘటన చోటుచేసుకుంది.మనోపాండు మండ లానికి చెందిన ప్రవీణ్, మధు,అనే ఇద్దరు టెన్త్ క్లాస్ విద్యార్థు లు పరీక్ష రాసేందుకు బైక్‌పై వెళ్తుండగా.. బైక్ అదుపు తప్పి కింద పడింది.ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు.. చికిత్స నిమిత్తం విద్యార్థులను ఆస్పత్రికి తరలించా రు. విద్యార్థులు గాయాల పాలు కావడంతో పరీక్షకు హాజరు కాలేకపోయారు.

రాజకీయ లబ్ధి కోసమే అరెస్ట్ డ్రామా

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

రాజకీయ లబ్ధి కోసమే అరెస్టు డ్రామా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందుకు ఓర్వలేక కాంగ్రెస్ పై బురద జల్లి వాక్యాలు మానుకోవాలని కాంగ్రెస్ మండల్ నాయకులు ఎండి రహమతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లిక్కర్ స్కాంలో కవితను అరెస్టుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు మానుకోవాలని నేడు జరుగుతున్న ఎన్నికల ముందు కాంగ్రెస్ ను ఓడించాలని బిఆర్ఎస్ నాటక డ్రామా అని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శివసేనారెడ్డి

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి కి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి రాజు యాదవ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, శివసేనారెడ్డికి రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా సాటిలేని నాయకుడుగా పార్టీ గుర్తించి రాష్ట్ర క్రీడల శాఖను ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ నాయకులు, సాయి రాఘవ, జహంగీర్, అబ్దుల్లా, ఖాజా, చిరంజీవి,శ్యామ్, ఫయాజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- దయానంద్ ముదిరాజ్

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ పదో తరగతి వార్షిక పరీక్ష రాస్తూన్న విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. పరీక్ష సమయాలో మానసిక ఒత్తిడికి గురికావదని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని భవిష్యత్లో ఉన్నత స్థాయి అధికారులలో మీరు ఉండి సామాన్యులకు, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్యాయాలను, అక్రమాలను అనచివేసే దిశగా ప్రజలకు సేవలందించాలి. మనం ఎంచుకున్న లక్ష్యంలో ఎన్నో అవంతరాలు వస్తాయి వాటిని అధికమించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు మోటివేషన్ అనేది చాలా ముఖ్యం అనేది విద్యార్థుల తల్లి దండ్రులు సూచించారు.

మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

టీ మీడియా, మార్చి 18, మేడ్చల్:

మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మేడ్చల్ మండలం మైసమ్మ గూడ లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనకు దిగారు. కొద్దిరోజుల క్రితం హాజరు శాతం తక్కువ తో పాటు పరిమితికి మించి సబ్జెక్ట్ లో ఫెయిల్ అయిన 60 మంది విద్యార్థులను యూనివర్సిటీ డీటైన్ చేసింది. దీంతో విదార్థులు యూనివర్సిటీ ముందు ఆందోళనకు దిగారు.దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.అగ్రికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల పరీక్ష విషయం లో నిర్లక్ష్యం వహించారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి రెండు సబ్జెక్టులు బ్యాక్ లాగ్స్ ఉన్న సుమారు 60 మంది విద్యార్థులను కాలేజీ నుంచి డిటైన్ చేయడంతో విద్యార్థులు ధర్నాకు దిగారు. గత కొన్ని రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని చెప్తున్నా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు కాలేజీ ఫర్నిచర్ ను ధ్వంసం చేసి మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఆందోళనలు ఉధృతం కావడంతో కాలేజీ స్టాఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొంది.

విద్యార్థులకు మైనంపల్లి మద్దతు

మల్లారెడ్డి కాలేజీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సపోర్ట్ చేశారు. కళాశాల వద్దకు వచ్చి కాలేజీ యాజమాన్యంతో మాట్లాడారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సత్వరమే విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో నర్సింగాయపల్లి 4వ వార్డులో మరణించిన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి . వనపర్తి పట్టణంలో 4 వ వార్డుకు చెందిన కడమంచి అలివేల అనారోగ్యం బాగా లేక సోమవారం మరణించడం జరిగింది. వార్డుకు చెందిన నక్క రాములు వెంకటయ్య గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మసూర్ ఆలీ అందరు కలిసి మరణించిన కడమంచి అలివేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

అమలులో ఎన్నికల కోడ్... రూ.1.59లక్షలు పట్టివేత

టీ మీడియా, మార్చి 18,జన్నారం:



ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందనంపెల్లి సమీపంలో ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద సోమవారం రూ.1.59లక్షలు పోలీసులు పట్టుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున అక్కడ ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద లక్షెటిపేట సీఐ అల్లం నరేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ఓ బ్రెడ్ తరలిస్తున్న వ్యాన్ తనిఖీ చేయగా, ఆ వ్యాన్ లో ఉన్న సేల్స్ మెన్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల కేంద్రానికి చెందిన చిట్యాల పోచమల్లు వద్ద ఆ డబ్బులు లభించాయి. అతను ఆ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపనందున ఆ డబ్బులను సీజ్ చేసినట్లు పోలీసులు చెప్పారు.పట్టుకున్న డబ్బులను జన్నారం ఎస్ఎస్ టి బృందానికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి భవిష్యత్తును నిర్మించుకోవాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ బృందం

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

పదవ తరగతి పరీక్ష తరువాత విద్యార్థుల భవిష్యత్తుకు ఒక రూపం వస్తుంది. ధైర్యంగా పరీక్షలు రాయండి మీ భవిష్యత్తును నిర్మించుకోండి. పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు ఇస్తూ శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ బృందం. సోమవారం 28 వార్డులో ఉన్న పరీక్షా కేంద్రానికి చేరుకున్న ఐక్యవేదిక సభ్యులు అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు బహుమతిగా ఇస్తూ అందరూ మంచిగా పరీక్ష రాసి మీ మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ అలాగే మీ స్కూళ్లకు, మీ ఊరికి వనపర్తి జిల్లాకు పేరు తేవాలని విద్యార్థులకు ధైర్యం చెబుతూ మీరు చదివినంత వ్రాయండి. ఎక్కువ టెన్షన్ పడకండి. దానివలన మరిచిపోతారని,అలాగే ఉత్తీర్ణత అనేది ఒక భాగమని దాంట్లో ఫెయిల్ అయిన పాసైన మన చదువు బట్టి ఉంటుందని, దానికోసం ఆలోచించుట మాని ముందున్న ఆశయాలను చూసుకోవాలని, పదవ తరగతి తర్వాత ఇంటర్ అనేది ఈ భవిష్యత్తుకు సూచిక లాంటిదని ఆలోచించి నిర్ణయం తీసుకుని పై చదువులకు వెళ్లాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ అందుబాటులో ఉంచాలని, వారికి తగిన సౌకర్యాలు కల్పించాలి వేదిక డిమాండ్ చేస్తుంది.

అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం వేడుకలు

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :

మార్చి 9 నుంచి 23 వరకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం సూగురు ఒకటవ అంగన్వాడి కేంద్రంలో మండల స్థాయిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పటి నుంచి చిరుధాన్యాలతో కూడిన పోషకాహారము, ఆకుకూరలు కూరగాయలు, పాలు, పండ్లు, తీసుకోవడం గురించి గర్భిణీల కోసం ఆరోగ్యకరమైన ఆహార పద్ధతుల గురించి ఆహార నియమాల గురించి ఆరోగ్య పరీక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు ఇవ్వడంపై పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టడం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వడం ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వడం 24 నెలల వరకు తల్లిపాలు కొనసాగించడం గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. చిరుధాన్యాలతో చేసిన వంటకాల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నప్రాసన,అక్షరాభ్యాసం, శ్రీమంతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్స్ రంగయ్య , వెంకట్ రెడ్డి మరియు పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ గౌడ్, ఏఎన్ఎం అనురాధ, మండల్ అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

మండల అధికారి దాడిపై నల్ల బ్యాడ్జీలతో నిరసన

టీ మీడియా, మార్చి 18, ఓదెల :

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల, కేంద్రంలో, నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల పరిషత్ అధికారి శ్రావణ్ పై ఎంపీపీ చేసిన దాడికి నిరసనగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులు ముడికే కిరణ్ ఆధ్వర్యంలో ఓదెల మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నేడు విధులకు హాజరయ్యారు, ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు నిబంధన మేరకు పనిచేస్తారని రాజకీయ నాయకుల అనవసర ఒత్తిడి తో పాటు దురాగతాలకు పాల్పడడం సరికాదని హెచ్చరించారు,కోడేరు మండల పరిషత్ అధికారిపై ఎంపీపీ చెప్పుతో దాడి చేయడం చాలా హేయమైన చర్య అని ఖండించారు. కోడేరులో ఎంపీఓ పై జరిగిన దాడికి నిరసనగా తాము భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగులు, నాయకులు నిబంధనల మేరకు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. నిబంధన మేరకు పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులపై నాయకులు దురాగతాలకు పాల్పడడం సరైన చర్య కాదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ భాస్కర్, సూపర్డెంట్ శ్రీధర్, తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల సందీప్ , జిల్లా ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ మరియు ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి భరత్ లో డాన్స్ చేస్తూ వ్యక్తి మృతి

టీ మీడియా, మార్చి 18, ఓదెల :
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో స్నేహితుడి పెళ్లి భారత్ లో పాల్గొన్న, రావుల విజయ్ కుమార్, 35,డాన్స్ చేస్తూ, ఒకేసారి కుప్పకూలి కింద పడడంతో, తోటి స్నేహితులు, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలోనే మరణించాడని,డాక్టర్లు తెలపడం జరిగింది, మృతుడు వృత్తిరీత్యా, ప్రైవేట్ జాబ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు, మృతుడి,భార్య,రావుల పల్లవి,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు.

పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం

- ఏర్పాటు చేసిన ఎంపీపీ రవీందర్ గౌడ్

టి మీడియా, మార్చి 18, జిన్నారం :
జిన్నారం అంబేద్కర్ విగ్రహం వద్ద గురుకుల పాఠశాల . ఉన్నత పాఠశాల పాఠశాలలో ఈరోజు నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షల రాస్తున్న విద్యార్థుల కొరకు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఉచిత రవాణా ఏర్పాటు చేయడం జరిగింది. కావున విద్యార్థులందరూ అంబేద్కర్ విగ్రహం వద్ద వచ్చి పరీక్షా కేంద్రాల వరకు వెళ్లాల్సిందిగా కోరుకుంటున్నాం.

అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

టీ మీడియా, మార్చి 18, జిన్నారం :
జిన్నారం మండలం వావిలాల గ్రామంలో అంగ రంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం కనుల పండుగ సాగింది ఉదయం నుండి మహిళలు మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ జాతర మహోత్సవం గ్రామంలో మూడు రోజులు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటారు ఈరోజు సోమవారం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అగ్నిగుండాలు బోనాలు పోతరాజుల విన్యాసాలతో ఒగ్గు కళాకారుల డప్పు వాయిద్యాలతో జాతర మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పోచయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటామని ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు గ్రామం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు స్వామివారి కరుణ కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు చల్లగా ఉండాలని స్వామివారిని వేడుకుంటున్నాడని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పల దుర్గయ్య, పోచ్చయ్య, మోహన్ యాదవ్, భూమని వెంకటేష్, గణేష్, నగేష్ , నాగభూషణం, కుర్మభూమన్ని నర్సింలు, అప్పల యాదగిరి , అప్పల కృష్ణ , అప్పల భాస్కర్, కుమార్ , కాజిపల్లి వీరేష్ , కాజిపల్లి కుమార్ , భూమన్ని మల్లేష్ , ఐలయ్య , ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో 128.79 కోట్ల నగదు సీజ్ చేశాం :ఈడీ

టీ మీడియా, మార్చి 18,ఢిల్లీ :
లిక్కర్ స్కాం కేసులో రూ.128.79 కోట్ల నగదు సీజ్ చేశామని ఈడీ తెలిపింది. ఈ మేరకు ఈడీ నేడు ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఇప్పటివరకు దేశంలో 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి.. రూ.128.79 కోట్ల నగదు సీజ్ చేశామని తెలిపింది. ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, చెన్నైలో సోదాలు చేపట్టామని%్రా% ఈ కేసులో మనీశ్ సిసోడియా, సంజరు సింగ్, విజరు నాయర్, కవిత సహా ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని తెలిపింది. హైదరాబాదులోని కవిత నివాసంలో ఈ నెల 15న సోదాలు జరిపామని, సోదాల సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారని పేర్కొంది. ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్టు దర్యాప్తులో తేలిందని స్పష్టం చేసింది.

తెలంగాణ గవర్నర్ రాజీనామా

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :
తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫ్యాక్స్ ద్వారా పంపించారు. గవర్నర్ గా రాజీనామా చేయటానికి కారణం.. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావటమే. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో.. సొంత రాష్ట్రం అయిన తమిళనాడు నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. చెన్నై సెంట్రల్ నుంచి లోక్ సభకు పోటీ చేయటానికి లైన్ క్లియర్ కావటంతో.. తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.

ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో 'స్వీట్లు" పంపిణీ

టీ మీడియా, మార్చి 18, గోదావరిఖని:
ఆర్ జీవన్ పరిధి వన్ సి ఎస్ పి లో సెక్రటరీ జనరల్ ఐఎన్టియుసి జనక్ ప్రసాదుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ మినిమం వేజెస్ అడ్వైసరి బోర్డు చైర్మన్ గా నియమించిన శుభ సందర్భంగా సోమవారం వన్ సి ఎస్ పి లో, ఐ ఎన్ టి యు సి ఫిట్ కమిటీ గణపతి దామోదర్ ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల నుండి కార్మికుల కోసం అహర్నిశలు కష్టపడి సింగరేణిలో మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న జనక్ ప్రసాదుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి వారి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మినిమం వేజెస్ అడ్వైసరీ బోర్డు చైర్మన్ గా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ నాయకులు బత్తుల పోశయ్య, జి మల్లికార్జున్, బ్రాంచ్ కమిటీ నాయకులు బూర జగన్మోహన్, పుట్ట రమేష్, మాదాసు లక్ష్మయ్య కుమారస్వామి బుర్ర రాజశేఖర్, బొల్లి సమ్మయ్య లక్ష్మణ్, బాబా, రఘుపతి, విక్రమ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సాదిక్ అలీ, బ్రహ్మచారి, మల్లారెడ్డి, రవీందర్, సమ్మక్కసౌమ్య, రజిత, శ్యామలత, తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ కేసు రీ ఓపెన్!

- మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడిపై కేసు
- విదేశాలకు పారిపోయిన తండ్రీ కొడుకులు

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :
జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో హిట్ అండ్ రన్ కేసును పోలీసులు రీఓపెన్ చేశారు. 2022లో మార్చ్ 17న రోడ్ నెంబర్ 45లో ఈ రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటుతున్న రెండేళ్ల బాలుడిపై నుంచి వేగంగా ఓ కారు దూసుకెళ్లింది. అయితే.. ఢీకొట్టిన కారు మాజీ ఎమ్మెల్యే షకీల్ చెందినదిగా అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. మీర్జా ఇన్‌ఫ్రా పేరుతో కారు రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. కానీ, ఈ హిట్ అండ్ రన్ కేసుకు సంబంధించి షకీల్‌పై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రోడ్డుపై బెలూన్స్ అమ్ముకొనే కుటుంబం రోడ్డు దాడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దుర్గం చెరువు నుంచి వేగంగా వస్తున్న కారు రోడ్ నంబర్ 45 డివైడర్‌ను ఎక్కి.. చెట్టును ఢీకొట్టింది. అదే సమయంలో రోడ్డు దాటుతున్న బెలూన్స్ అమ్ముకునే కుటుంబంపైకి దూసుకెళ్లింది.

ఇప్పటికే ప్రజాభవన్ వద్ద ర్యాష్ డ్రైవింగ్ కేసు..

బీఆర్ఎస్ బోధన్ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సోహైల్ ప్రజా భవన్ వద్ద 2023లో డిసెంబర్ 24న అర్ధరాత్రి కారుతో బీభత్సం సృష్టించిన కేసు నడుస్తోంది. పంజాగుట్ట ప్రజాభవన్ సమీపంలో ప్రమాదం జరగడంతో కానిస్టేబుళ్లు సోహైల్‌ను పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతలో మాజీ ఎమ్మెల్యే షకీల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అయితే.. పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగిందో కానీ.. సోహైల్‌కు బదులు షకీల్ ఇంట్లో ఉన్న పనిమనిషిని పోలీసులు ఈ కేసులో ఇరికించారు. సీన్ కట్ చేస్తే ఎమ్మెల్యే. ఆయన కుమారుడు విదేశాలకు వెళ్లారు. ఈ కేసులో సీఐ, నైట్ డ్యూటీ ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ల పాత్రపై పోలీసు అధికారులు విచారణ చేపట్టారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు ఇద్దర్ని సస్పెండ్ కూడా చేశారు.

ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు

టీ మీడియా, మార్చి 18, మహానంది:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ హై స్కూల్ లలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయి.. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.తిమ్మాపురం గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్ నందు నోటీస్ బోర్డు పిల్లర్ స్తంభంకు పైన చిన్నగా ఏర్పాటు చేయడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా తరగతి గదులకు వెలుపల వైపు నోటీస్ బోర్డ్ అంటించకుండా తలుపులకు అందించడంతో అక్కడ కూడా విద్యార్థుల సమయం వృధా అయినట్లుగా సమాచారం. తిమ్మాపురం జడ్పీ హైస్కూల్ నందు పరీక్షా కేంద్రాలలో బెంచ్ లపై దుమ్ము ధూళి కూడా శుభ్రం చేయకుండా అపరిశుభ్రంగా ఉంచారని విద్యార్థులు వాపోయారు. గాజులపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ హై స్కూల్ వద్ద విద్యార్థులకు నోటీస్ బోర్డులు ఉంచకపోవడంతో విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్లు వెతుకులాటలో చాలా సమయం వృధా అయినదని వారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని విమర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ రేపటి నుండైనా విద్యార్థులకు పాఠశాల వారు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మండలంలో మిగిలిన పాఠశాలల పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా విద్యార్థులు గుమి కూడి వేతుకులాడుకున్నారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి కనిపించింది. మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో 687 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 627 మంది హాజరయ్యారని, 60 మంది విద్యార్థులు గైహాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ లు తెలిపారు.పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఈ పరీక్ష కేంద్రాలను నంద్యాల రూరల్ సిఐ శివకుమార్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని,ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

వనపర్తి ప్రెస్ క్లబ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

- జర్నలిస్టులకు న్యాయం చేస్తా

టీ మీడియా, మార్చి 18, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి అభినందించారు. సోమవారం నూతన కమిటీ కార్యవర్గం ఎమ్మెల్యే నివాసంలో కలిసి అనేక డిమాండ్ల పైన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ఉపాధ్యక్షులు కే రవిశంకర్ గౌడ్, డి, రవికుమార్, కాటేపాగ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి రామకృష్ణారెడ్డి తోపాటు కార్యవర్గంలోని అనేకమంది జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు అక్రిడేషన్ కార్డులో జరిగిన అవకతవకలు గతంలో ఇళ్ల స్థలాలు పొద్దున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఇళ్లస్థలాలు పొందని జర్నలిస్టులకు కొత్తగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని గతంలో ఉన్న అక్రిడేషన్ కంపెనీ రద్దు చేయాలని, ప్రధాన డిమాండ్ గా పేర్కొన్నారు. ఈ విషయాలను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులో న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తానని గతంలో జరిగిన అక్రమాలను పైన విచారణ చేస్తానని, ఈ సందర్భంగా జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. అక్రిడేషన్ కమిటీలో కూడా జరిగిన మోసాల పైన తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గతంలో పనిచేసిన జర్నలిస్టుల ఆటలు అరికట్టాలని జర్నలిస్టుల కోరిక మేరకు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల డిమాండ్ మేరకు వనపర్తి ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కే. రవిశంకర్ గౌడ్, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అతి తొందరలోనే ప్రెస్ క్లబ్ కమిటీతో తాను స్వయంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ పట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరుకోవడం పట్ల ఉపాధ్యక్షుడు రవిశంకర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కడమంచి శేఖర్, సాయిరాం, గంధం రవికుమార్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం యోగిని కలిసిన ములాయం సింగ్ యాదవ్ కోడలు

టీ మీడియా, మార్చి 18,ఉత్తరప్రదేశ్:
లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఉత్తరప్రదేశ్‌లోని 80 స్థానాలకు ఏడు దశల్లో ఓటింగ్ జరగనుంది. ఈ తరుణంలో సమాజ్‌వాదీ నేత ములాయం సింగ్ యాదవ్ కోడలు అపర్ణా యాదవ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు . సీఎం యోగితో అపర్ణా యాదవ్ భేటీ తర్వాత యూపీలో తీవ్ర రాజకీయ కలకలం రేగుతోంది. అపర్ణా యాదవ్ యూపీలోని ఏ స్థానం నుంచి అయినా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని భావిస్తున్నారు.ఈ మేరకు అపర్ణా యాదవ్ తన సోషల్ మీడియా ఖాతా ట్విట్టర్ ఎక్స్‌లో సీఎం యోగితో కలిసిన ఫోటోను కూడా పంచుకున్నారు. ఈ సమావేశాన్ని కేవలం మర్యాదపూర్వక భేటీగా అపర్ణా యాదవ్ అభివర్ణించారు. అయితే, సీఎం యోగి, అపర్ణా యాదవ్‌ల భేటీకి సంబంధించిన ఈ ఫోటో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అంతకుముందు అపర్ణా యాదవ్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్‌ను సైతం కలిశారు.ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అపర్ణా యాదవ్ భారతీయ జనతా పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అప్పటి నుండి, ఆమె ఎన్నికలలో పోటీ చేయడం గురించి చాలాసార్లు చర్చలు జరిగాయి. ఆ సమయంలో ఆమె లక్నో స్థానం నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని భావించారు. అయితే ఆమె అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ, ఇటీవల అపర్ణా యాదవ్ పేరు రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెరపైకి వచ్చింది. అయితే మరోసారి లోక్‌సభ ఎన్నికలకు అపర్ణా యాదవ్ పేరు ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా సీఎం యోగి ఆదిత్యానాథ్‌తో అపర్ణా యాదవ్ భేటీ కావడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యూపీలో బీజేపీ తన రెండో జాబితాలో 24 స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించనుంది. ఇందులో చాలా మంది సిట్టింగ్ ఎంపీల టిక్కెట్లు ముప్పు పొంచి ఉంది. యుపిలో మొత్తం 7 విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి దశ ఓటింగ్ ఏప్రిల్ 19న నిర్వహిస్తారు. అదే సమయంలో, ఈ ఎన్నికలకు సంబంధించి యూపీలో మిషన్-80 కోసం బీజేపీ కింది స్థాయిలో సన్నాహాల్లో బిజీగా ఉంది. ఇప్పుడు బీజేపీ అభ్యర్థుల రెండో జాబితా కూడా త్వరలో విడుదల కానుంది.

గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్

- ఆర్థిక సహకారం అందించిన పృథ్వీరాజ్

టీ మీడియా, మార్చి 18, పటాన్చెరు :
పటాన్చెరు మండలం రుద్రారం గీతం యూనివర్సిటీ సమీపంలో మూతపడిన హోటల్లో ఎక్కడి నుంచో వచ్చి ఒక యాచకుడు చుట్టుపక్కన వాళ్ళు ఇచ్చే తిండిని తింటూ పడుకుంటూ ఉండేవాడు, మూడు రోజుల నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పటాన్చెరువు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా, పోలీసులు వైద్యులను పిలిచి పరీక్షించగా అతను చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఇతనికి సంబంధించిన వివరాల కోసం పోలీసులు వివిధ పోలీస్ స్టేషనులకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా, అతనికి సంబంధించిన వివరాలు ఏవి తెలియలేదు దీంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ సమాచారం అందించగా మృతదేహానికి అంతక్రియలు ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలకు నిర్వహించడం జరిగింది. అలాగే అంత్యక్రియలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

తెలంగాణను దోసుకున్న వారిని ఎవ్వరినీ వదిలిపెట్టం

- ప్రధాని నరేంద్ర మోడీ

టీమీడియా,మార్చి18,జగిత్యాల:
పార్లమెంట్ ఎన్నికలు సమీ పిస్తుండటంతో ప్రధాని మోదీ ఇటీవల మల్కాజ్ గిరి లో జరిగిన రోడ్ షో ఎన్నికల శంఖరావం పూరించిన విషయం తెలిసిందే. సౌత్ మిషన్ ఆపరేషన్ లో భాగంగా ఆయన తెలుగు రాష్ట్రాల్లో వరుస పర్యట నలు చేస్తున్నారు. ఇప్పటికే పలు విడుతలుగా తెలం గాణ పర్యటించిన మోదీ తాజాగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో భాగ మైన తెలంగాణ జగిత్యాల లో జరిగిన బహిరంగ సభకు ఈరోజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ అటు బీ ఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. తెలంగా ణలోని కాళేశ్వర ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందనీ, బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ఎందుకు ఫిర్యాదు చేయడం ఆరోపించారు.ఈ రెండు పార్టీలు తనను దూశించడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని మోడీ అన్నారు. తెలంగాణను దోచుకున్నవారిని ఎవరినీ వదలం అంటూ మోడీ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పోలింగ్ రోజు దగ్గరపడు తున్న కొద్దీ తెలంగాణలో బీజేపీ ప్రభంజనం కనిపి స్తోందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రక్షాళన అవుతాయని వ్యాఖ్యానించారు. పొరుగున ఉన్న కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గంపై కూడా సోమవారం సమా వేశం ప్రభావం చూపుతుం దని మోదీ భావిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గాలు బీజేపీ ఖాతాలో ఉన్నాయి.

హోమ్ ఓటింగ్‌కు ఏప్రిల్ 22 లోపు దరఖాస్తు చేసుకోవాలి

- సీఈవో వికాస్ రాజ్

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :
లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటు ఫ్రం హోం కోసం ఏప్రిల్ 22 లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఫారం -డీ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆర్‌వో వద్ద పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ ఉంటుందని తెలిపారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ 2.09 లక్షల మంది పోస్టల్, హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారని గుర్తు చేశారు. చంచల్‌గూడలో ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 85 ఏండ్లు దాటిన వృద్ధులు 1.85 లక్షల మంది, దివ్యాంగ ఓటర్లు 5.26 లక్షల మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 90,365 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మూడు, నాలుగు రోజుల్లో హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామని సీఈవో పేర్కొన్నారు.

దానంపై అనర్హత వేటు వేయండి

- -బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు

టీ మీడియా, మార్చి 18, హైదరాబాద్ :
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరామని తెలిపారు. యాక్షన్ తీసుకుంటామని స్పీకర్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తమ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని రేవంత్‌పై కౌశిక్ మండిపడ్డారు.